# అనుకోనిది

ఇందిరా పార్కులో సులోచన చెప్పిన చోటలో ఓ గంట నుండి ఆమె కోసం ఎదురుచూస్తున్నాడు శివాజీ. చెప్పిన టైమ్‌కు తను వచ్చినా ఆమె ఇంకా రాకపోవడంతో టెన్షన్ పడుతూ అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు ఆలోచనగా-

అప్పుడే "శివాజీగారూ" అంటూ ఓ సన్నని స్వరం చెవులను మీటడంతో వెంటనే వెనుతిరిగి చూశాడు. అప్సరసను తలదన్నే అందాలను గ్రీన్ శారీతో చుట్టేసి, హేండ్ బ్యాగ్‌ను భుజాన తగిలించుకుని తన వైపే సూటిగా చూస్తోంది సులోచన.

"ఆ! రండి కూర్చోండి" అక్కడో సిమెంట్ బెంచ్‌ను చూపించి, తనూ ఆ బెంచ్‌పై కూర్చున్నాడు.

"సారీ కాస్త లేటయింది" అతనికి దగ్గరగా ఆ బెంచ్‌పై కూర్చుంటూ చెప్పిందామె.

"ఫర్లేదు.. మీ కోసం ఈమాత్రం చేయలేనా!" చెప్పాడు తను.

"మీరు నా కోసం ఏదైనా చేయగలరనే నమ్మకం కలిగాకే, మిమ్మల్ని కలవాలని నిర్ణయించుకున్నాను" అతని వైపు చూస్తూ అందామె.

"మంచి పని చేశారండి. మీ నిర్ణయం నాకు కొండంత ఉత్సాహాన్నిచ్చింది" తను ఆమె వైపే చూస్తూ అన్నాడు.

"ఆ! ఉత్సాహంతోనే మీరీ లెటర్‌ను తీసుకోవాలి" అంటూ హేండ్‌బ్యాగ్‌లోని ఓ కవర్‌ను తీసి అతని చేతికందించింది.

ఏంటిది అన్నట్టు ఆ కవరు తీసుకుని ఆమె వైపు ప్రశ్నార్థకంగా చూశాడు.

"ఎప్పట్నుండో ఈ లెటర్‌ను మీకివ్వాలనుకుంటున్నాను. ఆ అవకాశం ఇప్పుడు వచ్చింది. ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. మరి నేనిక బయల్దేరనా!" అతని వైపు కళ్లార్పకుండా చూస్తూ అంది.

"అప్పుడేనా!" నిరుత్సాహంగా అన్నాడు.

"వచ్చిన పని అయిందిగా. వెళ్తా బై" అంటూ అతని తల నిమురుతూ ఓ అరనవ్వును విదిల్చి అక్కడి నుండి కదిలిందామె.శివాజీకి మరింత టెన్షన్‌గా ఉంది. లెటర్‌లో ఆమె ఏం రాసిందోనని, తనని పార్కుకు రమ్మని పిలిచి, లెటర్ అంటూ ఈ కవర్‌ను నా చేతికిచ్చిందంటే సందేహం లేదు ఆమె నన్ను ప్రేమిస్తూ ఉంది. ఇది లవ్ లెటర్. నిజంగా ఇంత అందమైన అమ్మాయిని ప్రేమలో పడేయటం మాటలు కాదు. చేతలు కావాలి. అయినా అవేవీ లేకుండానే తనకు తానుగా వచ్చి ఈ లెటర్ ఇచ్చి వెళ్లిందంటే తననెంత ఇష్టపడుతుందో అర్థమవుతుంది. లెటర్‌లో ఐ లవ్ యూతో బాటు ఇంకేం రాసిందో అని మనసులో అనుకుంటూ ఆతృతగా ఆ కవర్‌ను తెరిచాడు. ఈ లెటర్‌కు సెంట్ స్ప్రే చేయడంతో ముక్కుపుటాలదరగొడుతోందా వాసన. వెంటనే ఆ లెటర్‌ను తీసి చదవడం ప్రారంభించాడు.

"పైకి చెప్పకూడదు కానీ, మీలో మంచి టాలెంటుంది. మాటలతోనే కాదు చేతలతో సైతం ఇట్టే అందరి మనసులను కుదిపేస్తారు. మీ మంచితనమే నన్నిలా లెటర్ రాసేలా చేసింది...నిజం చెబుతున్నా... మీరంటే నాకు చాలా చాలా ఇష్టం. మీ కోసం నేనేం చేయడానికైనా సిద్ధమే"

నుదుటిపై ఎగిసిపడుతున్న జుట్టును సరిచేసుకుంటూ 'అమ్మో లెటర్ అదరగొట్టేసింది. నేనంటే అంతిష్టమా! అయ్యుండొచ్చు' అనుకుంటూ మళ్లీ లెటర్ చదవడం ప్రారంభించాడు.

"ఎందుకో మగాళ్లంటే ఎక్కువగా ద్వేషించేదాన్ని, మిమ్మల్ని చూశాక నా నిర్ణయం మార్చుకోలేక తప్పలేదు. ప్రేమ ఎప్పుడు పుడుతుందో, ఎలా పుడుతుందో, ఎందుకు పుడుతుందో నాకు తెలీదు. కానీ మీరంటే నాకు చచ్చేంత ప్రేమ. దయచేసి నా ప్రేమను తిరస్కరించరని ఆశిస్తున్నాను. రేపటిలోగా మీ నుండి జవాబు వస్తుందని ఆశతో ఎదురుచూస్తుంటా! నేరుగా ఈ లెటర్ మీకు ఇవ్వడానికి ధైర్యం చాలక నీ ఫ్రెండ్ శివాజీకి ఇచ్చాను. ఈ లెటర్ నీకు రాసిందని ఆయనకు తెలీదు. నేనూ చెప్పలేదు. ఎందుకంటే ఈ లెటర్ తను ఎలాగూ చదువుతాడని నాకు తెలుసు.ఈ లెటర్ తనిచ్చింది లేంది రేపు మీ ఆఫీసుకు ఫోన్ చేసి తెల్సుకుంటాను, తప్పకుండా ఈ లెటర్ శివాజీ మీకిస్తాడనే అనుకుంటాను.

ఐ లవ్ యూ...శ్రీకాంత్....ప్లీజ్...లవ్ మీ...

ప్రేమతో నీ సులోచన

లెటర్‌ను పూర్తిచేసిన శివాజీ బిక్కమొహమేశాడు. హతవిధీ ఇదెలా జరిగిందనుకుంటూ.. పాకెట్‌లో డైరీ తీసి శ్రీకాంత్ ఫోన్ నెంబర్ వెదకసాగాడు.

-సత్యాడ నరసింగరావు (హైదరాబాద్)


తుంటి సంబంధమైన నొప్పా? సియాటికా కావచ్చు !

★ నొప్పి వ్యాపించుట
★ నీరసం
★ తిమ్మిరి
★ జలదరింపు
★ నడుము క్రింద భాగము, తొడలు, కాలిపిక్క, మడమలు మరియు పాదాలలో అసౌకర్యము

సరైన చికిత్స పొందనియెడల నడకలో తీవ్రమైన మార్పులకులోను చేస్తుంది.

అత్యుత్తమమైన ఉపశమనము కోసం ఆయుర్వేదానికి విచ్చేయండి..



★ హెర్నియేటెడ్ డిస్క్
★ స్లిప్ డిస్క్
★ డీజెనరేటివ్ డిస్క్
★ ముదిమి లక్షణాలు
★ ఎముకలు గొల్లబారే వ్యాధి
★ వెన్నుముక కండరాలబాధ
★ అంటువ్యాధులు
★ కంతులు మొదలగునవి

వత్తిడి, ప్రకోపము మరియు తుంటినరము వాయిట వలననే తుంటి సంబంధమైన నొప్పి

మీకు కావలసిన సహాయము ఇక్కడ దొరుకుతుంది....

డా॥ క్రాంతి ఆయుర్వేదిక్ ల్యాండ్...
ది కేరళ ఆయుర్వేదిక్ కేర్ పంచకర్మ సెంటర్

నెం. 3-6-101/1, వీధినెం.19, స్కైలైన్ థియేటర్ వీధి, బషీర్‌బాగ్, హైదరాబాద్-29.

Phone : 92461 66636, 5510 1140